
అనతి కాలంలోనే
ప్రజల మన్ననలు చూరగొన్న
వన్ నేషన్ దినపత్రికను
చదవండి... చదివించండి....


# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 338 ఎడిటర్: కె.యువరాజ్ గురువారం 17-9-2026 పేజీలు: 4 వెల: రూ.3/-


వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు

## కేసీఆర్ కుటుంబానికి లక్ష కోట్ల భూములు!

**- ఫాంహౌస్‌లోనే 388 ఎకరాల ప్రభుత్వ భూమి బినామీల పేరుతో కొల్లగొట్టిన ఆ కుటుంబం - 9 జిల్లాల్లో 440 ఎకరాల భూములున్నాయి - లేదంటే మంత్రి, అధికారులపై చర్యలు తప్పవు - కేటీఆర్ కుటుంబం పేరిట 123.19 ఎకరాలు - కవిత కుటుంబం పేరిట 37.26.. - హరీశ్‌రావు కుటుంబం పేరిట 30.16.. - సంతోష్ కుటుంబ సభ్యుల పేర 79.20 ఎకరాలు - సిరిసిల్లలో 8వేల ఎకరాల భూమి కాజేశారు**



**హైదరాబాద్, సెప్టెంబర్ 16 (వన్‌నేషన్):** చరిత్రలో ప్రజల కోసం పోరాటాలు చేసినవారు తమ ఆస్తులను కోల్పోతే.. తెలంగాణ ఉద్యమకారుడిగా చెప్పుకొంటున్న కేసీఆర్ మాత్రం రూ.లక్ష కోట్ల విలువైన భూములను దోచుకున్నారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ కుటుంబం పేరిట 9 జిల్లాల్లో 24 మండలాల్లోని 31 గ్రామాల్లో 440 ఎకరాల భూమి ఉందన్నారు. ఇదంతా ఎక్కడి నుంచి వచ్చిందో కేసీఆర్ చెప్పాలన్నారు. ఇవే కాకుండా బినామీల పేరుతో వందల ఎకరాలు దోచుకున్నారని ఆరోపించారు. ఆయన ఫాంహౌస్‌లోనే 388 ఎకరాల ప్రభుత్వ భూమిఉందన్నారు. కుటుంబ సభ్యుల పేరుతో, బినామీల పేరుతో వందల ఎకరాల భూములను కొల్లగొట్టారని తెలిపారు. రాష్ట్రాన్ని దోపిడీ చేసి విధ్వంసానికి పాల్పడ్డ కేసీఆర్ ముఠా.. 22ఏ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేయాలనే కుట్ర చేస్తోందన్నారు. భూదోపిడీకి పాల్పడ్డ వారంతా జైలుకు వెళ్లే రోజులు దగ్గరపడ్డాయని హెచ్చరించారు. వీరి దోపిడీని క్షమిస్తే భవిష్యత్తు తరాలు తమను క్షమించవన్నారు. కేసీఆర్ ఫాంహౌస్‌లో కలుపుకొన్న 388 ఎకరాలను దళితులకు పంచుతామని ప్రకటించారు.

బుధవారం 22ఏ పై అసెంబ్లీలో వివరణ ఇచ్చిన ముఖ్యమంత్రి.. ఈ సందర్భంగా కేసీఆర్ కుటుంబానికి చెందిన భూముల వివరాలను వెల్లడించారు. ఇది ఆరంభం మాత్రమేనని, పార్ట్-1 వివరాలే ఇప్పుడు వెల్లడించానని,

2లో

## అర్హులందరికీ రుణాలివ్వాలి!

**- టిడ్కో రుణాలపై కార్యాచరణ అమలు కావాలి - 'స్త్రీనిధి' డివిడెండ్ తిరిగి ఆ సంస్థకే: సీఎం**




**అమరావతి, సెప్టెంబర్ 16 (వన్ నేషన్):** రాష్ట్రంలోని అన్ని రంగాలను, అన్ని వర్గాలనూ బలోపేతం చేసేలా బ్యాంకులు రుణాలు ఇవ్వాలని సీఎం చంద్రబాబు కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ బ్యాంకింగ్ సేవలు చేరాలన్నారు. బుధవారం సచివాలయంలో రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్‌బీసీ) 236వ సమావేశం ఆయన అధ్యక్షతన జరిగింది. మంత్రులు పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, కొండపల్లి శ్రీనివాస్, వివిధ బ్యాంకుల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బ్యాంకర్లకు సీఎం కీలక సూచనలు చేశారు. కొన్ని బ్యాంకులు రుణపంపిణీలో చాలా వెనుకబడి ఉన్నాయని, లక్ష్యాలను చేరుకుంటేనే బ్యాంకర్ల కమిటీ సమావేశాలకు అర్థం ఉంటుందని చెప్పారు. గత సమావేశంలో ప్రస్తావించిన అంశాలపై ఏ మేరకు చర్యలు తీసుకున్నారని బ్యాంకర్లను అడిగారు.

మొత్తం 13 అంశాలకు గాను ఇప్పటివరకు తొమ్మిదింటిపై చర్యలు తీసుకున్నట్లు వారు తెలిపారు. సీఎం స్పందిస్తూ.. నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోకపోవడం సరికాదన్నారు. పీఎం సూర్యఘర్ అమలులో రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలపాలని భావిస్తున్నామని చెప్పారు. బ్యాంకులు పెద్దఎత్తున రుణాలిస్తేనే ఇది సాధ్యమవుతుందన్నారు. 15 శాతం రాష్ట్ర ఆర్థిక వృద్ధి సాధించాలని లక్ష్యం పెట్టుకున్నా.. ఎల్‌నినో కారణంగా ఇబ్బందికర పరిస్థితి తలెత్తిందని తెలిపారు. కౌలు రైతులకు రుణాలు సమృద్ధిగా అందించేందుకు బ్యాంకులు ముందుకు రావాలని పిలుపిచ్చారు. 'రుణాల చెల్లింపుల్లో మన డ్వాక్రా సంఘాల మహిళలు ఆదర్శంగా నిలుస్తున్నారు. 99 శాతానికి పైగా సకాలంలో చెల్లిస్తున్నారు. 0.67 శాతం మంది వెనుకబడ్డారు. వారినుంచి 100 శాతం రికవరీకి 'వన్ టైమ్ సెటిల్మెంట్' విధానం గురించి బ్యాంకులు ఆలోచించాలి' అని

2లో

## నేటి నుంచే బీజేపీ సేవా సంకల్ప్ అభియాన్!



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16 (వన్‌నేషన్):** ప్రధాని మోదీ 76వ పుట్టినరోజుతో పాటు ప్రభుత్వాధినేతగా పాతికేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా బీజేపీ గురువారం నుంచి నెల రోజులపాటు దేశవ్యాప్తంగా 'సేవా సంకల్ప్ అభియాన్'కు శ్రీకారం చుడుతోంది. స్కూళ్లలో పిల్లలకు చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు, రక్తదాన శిబిరాలు, బైక్ ర్యాలీలు, పాదయాత్రలు, సైకిల్ యాత్రలతోపాటు.. అక్టోబరు 17 వరకు వివిధ కార్యక్రమాలు చేపట్టనుంది.

## నేడు పరేడ్‌గ్రౌండ్స్‌లో విమోచనం

**- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి - గవర్నర్ శుక్లా శుభాకాంక్షలు - నేడు పరేడ్‌గ్రౌండ్స్‌లో విమోచన దినోత్సవం - ముఖ్య అతిథిగా ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్: కిషన్‌రెడ్డి**



**హైదరాబాద్, సెప్టెంబర్ 16 (వన్‌నేషన్):** హైదరాబాద్ సంస్థానం భారత్‌లో విలీనమైన రోజు సందర్భంగా గురువారం సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందని కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా, రాష్ట్ర గవర్నర్ శివ్‌ప్రతాప్ శుక్లా, కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ అతిథులుగా హాజరవుతున్నారని చెప్పారు. కేంద్ర మంత్రి బండి సంజయ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీనియర్ నాయకులు కూడా హాజరుకానున్నట్టు వెల్లడించారు.

### ఇది చరిత్రాత్మక సందర్భం: గవర్నర్ శుక్లా

హైదరాబాద్ విమోచన దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు గవర్నర్ శివ్‌ప్రతాప్ శుక్లా శుభాకాంక్షలు తెలిపారు. 1948సెప్టెంబర్17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన చరిత్రాత్మక సందర్భమిదని పేర్కొన్నారు.

నాటి ప్రజల పోరాటాలను, త్యాగాలను కృతజ్ఞతతో స్మరించుకోవాలని, నాటి ఘట్టాలను భవిష్యత్ తరాలకు తెలియచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

వన్ నేషన్
RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని




అనుకుంటున్నారా?
బాధ్యతయుతమైన జర్నలిజంలో
రాణించాలనుకుంటున్నారా?
అయితే రండి...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల
వ్యాప్తంగా జిల్లాలు, మండలాల
వారీగా పనిచేసే విలేకరులు
కావలెను.

9948222240

# వినాయక చవితి సందర్భంగా పద్మావతి ఘనంగా అన్నదాన సమారాధన



**కూకట్‌పల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 16 (వన్ నేషన్):** వినాయక నవరాత్రుల సందర్భంగా కూకట్‌పల్లి పద్మావతి ప్లాజాలో 'ప్లాజా కా రాజా' పేరుతో కొలువుదీరిన గణనాథుడి సన్నిధిలో బుధవారం భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పద్మావతి ప్లాజా గ్రౌండ్ ఫ్లోర్‌లో శివకృష్ణ--న్యూ వెంకటేశ్వర మొబైల్స్, రాఘవ--రవిచంద్ర మొబైల్స్, భాస్కర్--భాస్కర్ మొబైల్స్, వెంకట్‌రెడ్డి--ఏ.జె. మొబైల్స్, ప్రసాద్--ప్రసాద్ మొబైల్ ఫిక్సర్, రాజేష్--బాంబే డైయింగ్ వారి సహకారంతో అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు, స్థానికులు, వ్యాపారులు పెద్ద సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో నిర్వాహకులు, వ్యాపారులు పాల్గొని భక్తులకు ప్రసాద వితరణ చేశారు. వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఉండాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా భక్తులు, స్థానిక ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

# సగర్వంగా జరుపుకోవడం అంటే మన పెద్దల్ని జ్ఞప్తికి తెచ్చుకోవడం



**హైదరాబాద్, సెప్టెంబర్ 16 (వన్‌నేషన్):** భారత దేశానికి స్వాతంత్ర్యం ఎప్పుడు వచ్చిందంటే 15 వ ఆగస్టు 1947 అని ఠక్కున చెప్పేస్తారు, కాని హైదరాబాద్ సంస్థానానికి స్వాతంత్ర్యం ఎప్పుడు వచ్చిందని అడిగితే మాత్రం నీళ్ళు నములుతారు నేటి యువత మరియు చాలా మంది చరిత్ర ఎరగని నేటి పౌరులు. ప్రక్క రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఎంతో ఘనంగా ఈ రోజు జరుపుకుంటారు. కాని ఇక్కడ ఎందుకలా జరిగిందనేదానికి ఎన్నో కారణాలు అందులో ముఖ్యంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటు, అప్పటి ప్రభుత్వాలు, తదనాంతర ప్రభుత్వాలు ఓ కారణం. ఓటు రాజకీయాలు రాజకీయ లబ్ధికోసం 17 సెప్టెంబర్ దినానికి ఉన్న విశిష్టతకు సరైన ప్రాముఖ్యాన్ని ఇవ్వకపోవడం. విమోచనం, విలీనం, విద్రోహం దినం అంటూ పార్టీ పాలకులు ఏ పేరుతో పిలిచినా జరిగిన పోరాటం స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం కోసం తెలంగాణ సబండ వర్గాలు, కుల, మతాలకు అతీతంగా తెలంగాణ మట్టి బిడ్డలు చేసిన పోరాట నగ్న సత్యాల, త్యాగాల చరిత్రను మనకు గుర్తుచేయడం.

# గుంటూరు మేయర్ స్థానాన్ని బీసీలకు కేటాయించాలి

## జాతీయ బీసీ బహుజన ఫ్రంట్ అధ్యక్షులు తాటికొండ నరసింహారావు



**గుంటూరు, సెప్టెంబర్ 16 (వన్‌నేషన్):** గుంటూరు మున్సిపాలిటీని మున్సిపల్ కార్పొరేషన్ (నగరపాలక సంస్థ)గా అప్ గ్రేడ్ చేసినప్పటి(1994) నుండి నేటి వరకు గత మూడు దశాబ్దాలుగా గుంటూరు మేయర్ స్థానం బీసీలకు అవకాశం దక్కనందున, నేడు కూటమి ప్రభుత్వం బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి స్వాగతించదగ్గ విషయమని అందులో భాగంగా టిడిపి కి వెన్నుముకగా ఉన్న బీసీలకు గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ స్థానాన్ని బీసీలకు కేటాయించాలని అప్పుడే సామాజిక న్యాయం లో భాగంగా సమన్యాయం జరిగినట్లు అవుతుందని జాతీయ బీసీ బహుజన ఫ్రంట్ అధ్యక్షులు తాటికొండ నరసింహారావు పేర్కొన్నారు. 1994లో గుంటూరు మున్సిపాలిటీ కార్పొరేషన్ గా అప్ గ్రేట్ చేసిన అనంతరం మొదటి మేయర్ గా 30 మార్చి 1995 నుండి 2000సంవత్సరం వరకు డాక్టర్ కొల్లి శారద, 2వ మేయర్ గా మార్చి 2000 నుండి 2005 వరకు చుక్కా యేసురత్నం, 3వ మేయర్ గా 5 అక్టోబరు 2005 నుండి 2008 వరకు కన్నా నాగరాజు, 4వ మేయర్ గా 3 మే 2008 నుండి 2010 వరకు రాయపాటి మోహన్ కృష్ణ, 5వ మేయర్ గా 18 మార్చి 2021 నుండి 15 మార్చి 2025 వరకు కావటి శివ నాగ మనోహర్ నాయుడు, 6వ మేయర్ గా 28 ఏప్రిల్ 2025 సంవత్సరం లో కోవెలమూడి రవీంద్ర గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్స్ గా గత మూడు దశాబ్దాలుగా మేయర్ పదవీ బాధ్యతలు నిర్వహించగా నాటికి 56 శాతం గా ఉన్నటువంటి బీసీలకు ఒక్కసారైనా మేయర్ పదవి దక్కక పోవటం రాజకీయ వెనుకబాటు తనానికి నిదర్శనం అని నరసింహారావు అన్నారు. స్వర్గీయ తారక రామారావు టిడిపిపార్టీ స్థాపించిన నాటి నుండి నేటివరకు 56 శాతంగా ఉన్న బీసీలు పార్టీలో ప్రధాన (భూమిక)పాత్ర పోషించి పార్టీకి వెన్నుముకలా నిలిచి విజయానికి దోహదపడ్డారని, అత్యధిక జనాభా కలిగిన బీసీలకు రానున్న సంస్థాగత ఎన్నికలలో గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ స్థానాన్ని బీసీలకు కేటాయించి సముచిత స్థానాన్ని ఇవ్వాలని నేడు విడుదల చేసిన పత్రికా ప్రకటన ద్వారా తాటికొండ నరసింహారావు పేర్కొన్నారు. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో అద్దంకి రవీంద్ర నాథ్, కే అంకమ్మరావు ఎన్ రవీంద్రమణి తదితరులు ఉన్నారు.

# భవిష్యత్తులో ఉత్తమ జర్నలిస్టులుగా స్థిరపడాలి

**- రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ బి హెచ్ పద్మప్రియ - జర్నలిజం విద్యార్థుల ఆత్మీయ సత్కారంలో దిశా నిర్దేశం**



**కూకట్‌పల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 16 (వన్ నేషన్):** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రతిష్ఠాత్మక రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందుకున్న సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం జర్నలిజం, రంగస్థల కళల శాఖాధిపతి ఆచార్య బి.హెచ్. పద్మప్రియ కు జర్నలిజం విభాగ విద్యార్థులు ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సెప్టెంబర్ 5న తెలంగాణ ప్రభుత్వం యూనివర్సిటీల స్థాయిలో ఈ పురస్కారాన్ని ఆమెకు అందజేసిన నేపథ్యంలో విభాగానికి చెందిన అధ్యాపకులు, విద్యార్థులు ప్రత్యేకంగా సమావేశమై ఆమెకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

ఈ సన్మాన సభలో ఆచార్య పద్మప్రియ మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమైనదని, ప్రజాస్వామ్య వ్యవస్థలో సమాజ దర్పణంగా నిలుస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా తరగతులకు హాజరవుతూ అధ్యాపకుల నుంచి సబ్జెక్టు పరమైన నాలెడ్జ్‌ను పూర్తిస్థాయిలో గ్రహించాలని సూచించారు. నిరంతర శ్రమ, క్రమశిక్షణలతో భవిష్యత్తులో ఉత్తమ జర్నలిస్టులుగా సమాజంలో స్థిరపడి, రాబోయే తరాల విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు.

ఈ వేడుకలో విశ్వవిద్యాలయ అధ్యాపక బృందం డాక్టర్ షేక్ హసీనా, డాక్టర్ షేక్ సమీర్, డాక్టర్ వెంకటేశ్వరరావులతో పాటు సిబ్బంది లత, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని ఆచార్య పద్మప్రియను ఘనంగా సత్కరించారు. ఆమె మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించి, విద్యా రంగంలో మరిన్ని బాధ్యతాయుతమైన పదవులను చేపట్టాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు అందజేశారు.

# తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని డిప్యూటీ తహశీల్దార్‌కు బీజేపీ నాయకుల వినతి




**జవహర్ నగర్, సెప్టెంబర్ 16 (వన్ నేషన్):** సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరుతూ జవహర్‌నగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు కళికోట కమలాకర్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు కాప్రా మండల తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ జి. ప్రవీణ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా కళికోట కమలాకర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17, 1948 తెలంగాణ చరిత్రలో కీలకమైన రోజని అన్నారు. తెలంగాణ విమోచన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు వారి పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సెప్టెంబర్ 17న ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, జిల్లా, మండల కేంద్రాల్లో అధికారిక కార్యక్రమాలు నిర్వహించాలని, తెలంగాణ విమోచన పోరాట చరిత్రపై విద్యార్థులు, యువతకు అవగాహన కల్పించేలా సదస్సులు, చర్చలు, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మరాఠీ బాబు, జిల్లా ఓబీసీ అధికార ప్రతినిధి భిక్షపతి గౌడ్, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు లిఖిత యాదవ్, డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శులు పుల్లూరి అనిల్, బొమ్మ యాదగిరి, కార్యదర్శి ఓరుగంటి లత, మాజీ ఓబీసీ అధ్యక్షుడు రాఘవేంద్ర చారి, నాయకులు లక్ష్మీనారాయణ, దయాకర్, సాయి, సత్యం, లక్ష్మణ్ నాయక్, మహిళా నాయకురాళ్లు ఇంద్రపాల భవాని, రేణుకా భవాని తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ రుణాలివ్వాలి!

(1వ పేజీ తరువాయి)

సీఎం సూచించారు. 'స్త్రీ నిధి' కింద బ్యాంకులు ఇచ్చిన డివిడెండ్‌ను తిరిగి స్త్రీ నిధి సంస్థకే ఇస్తున్నట్లు ప్రకటించారు. టిడ్కో గృహాలకు రుణాలి చ్చేందుకు కార్యాచరణను త్వరగా అమల్లోకి తేవాల న్నారు. అమరావతి ఫైనాన్షియల్ హబ్‌లో పలు బ్యాంకు కార్యాలయాల నిర్మాణాల పురోగతిని అధికారులు వివరించారు. మరింత వేగంగా పూర్తి చేయడంపై బ్యాంకర్లు దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. ఇకపై బ్యాంకులు, జిల్లాలు, విభాగాల వారీగా ఫలితాలను విశ్లేషించిన తర్వాతే ఎస్ఎల్‌బీసీపై సమీక్షించాలని ఆయన నిర్ణయించారు.

# కేసీఆర్ కుటుంబానికి లక్ష కోట్ల భూములు!

(1వ పేజీ తరువాయి)

బడ్జెట్ సమావేశాల్లో మరిన్ని వివరాలు బయట పెడతానని చెప్పారు. భూ దోపిడీకి పాల్పడి తప్పు చేసినవారు తన కళ్లలోకి చూసేందుకు కూడా భయపడేలా తమ ప్రభుత్వ చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## ఇంతలా కక్కుర్తి పడతారా?

కేసీఆర్, ఆయన భార్య పేరిట 67.13 ఎకరాల భూములు ఉన్నాయని సీఎం రేవంత్ తెలిపారు. ఇక కేటీఆర్, ఆయన భార్య, పిల్లల పేరిట 123.19 ఎకరాల భూమి ఉందన్నారు. కల్వకుంట్ల కవిత, ఆమె భర్త పేరిట 37.26 ఎకరాలు, హరీశ్‌రావు కుటుంబ సభ్యుల పేరిట 30.16 ఎకరాలు, జోగినపల్లి సంతోష్‌కుమార్, ఆయన కుటుంబ సభ్యుల పేరిట 79.20ఎకరాలు, నవీన్‌కుమార్, కొండల్‌రావు కుటుంబ సభ్యుల పేరుతో 101.14 ఎకరాలు ఉన్నాయని సీఎం వెల్లడించారు. సీలింగ్ చట్టం ప్రకారం.. భార్య, భర్త, అవివాహిత పిల్లలు ఒక యూనిట్ అవుతారని, వారికి కుష్కి పొలం 54 ఎకరాలు, తరి పొలమైతే 27 ఎకరాలు ఉండాలని అన్నారు. కానీ, కేసీఆర్ వద్ద ఉన్న 67 ఎకరాలూ తరి పొలమేనన్నారు. కేటీఆర్ కుటుంబం పేరుతో ఉన్న 123.19 ఎకరాలు కూడా తరి పొలమేనని తెలిపారు.

# మేడిపల్లి డివిజన్ నూతన కాంగ్రెస్ కమిటీకి తుంగతుర్తి రవి శుభాకాంక్షలు



**మేడిపల్లి /సెప్టెంబర్ 16/వన్ నేషన్:** మేడ్చల్ అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలోని మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ కమిటీ నూతన కార్యవర్గాన్ని నియ మించిన జిల్లా అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ కు, మేడి పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపా రు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు ఆయన అభినం దనలు తెలియజేస్తూ శుభా కాంక్షలు వెల్లడించారు.

### నూతన కార్యవర్గ వివరాలు

ఉపాధ్యక్షులు: యాసారం మహేష్, పాషం రాజు, యాసారం నాగేష్, ప్రధాన కార్యదర్శులు: బోడిగే కృష్ణ గౌడ్, ముదిగొండ రమేష్, సుభాష్ నాయక్, సుదర్శన్ రెడ్డి, కార్యదర్శులు: రమణ రెడ్డి, కాటేపాక కుమార్, సింగం లక్ష్మణ్, అధికార ప్రతినిధి: కంచర్ల వెంకటేష్ గౌడ్, కోశాధికారి: దుబ్బాక శ్రావణ్ గౌడ్, కార్యవర్గ సభ్యులు: దేవ్‌సింగ్ నాయక్, మహేశ్వరప్ప, విట్టల్, అడాల అమర్ నాథ్, సతీష్, సుధాకర్, పార్టీ బలోపేతానికి కార్యకర్తలు పునరంకితం కావాలి. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ, నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రతి ఒక్కరూ పార్టీ ఉన్నతికి ఐక్యతతో పని చేయాలని పిలుపు నిచ్చా రు. నాయకులు మరియు కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలో పేతం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని గుర్తు చేశారు. నిత్యం ప్రజా సమ స్యల పరిష్కారానికి కృషి చేస్తూ, ప్రభుత్వ ఆశయాల ను మరియు పార్టీ కార్యక్ర మాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని ఆయన సూచిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మహేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జలెందర్ రెడ్డి, మాజీ మేయర్ అమర్ సింగ్, మాజీ డిప్యూటీ మేయర్ శివ కుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు, మహిళా అధ్యక్షురాలు ఎన్.ఎన్.కె. దుర్గ, ఇతర మహిళా నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి చర్చించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ ప్రతినిధి, సెప్టెంబర్ 16 (వన్ నేషన్):** గతంలో సుధీర్ రెడ్డి ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని 118 జీవో మరియు ఇతర సమస్యల గురించి గౌరవ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి చర్చించడం జరిగింది. దానికి వారు అప్పుడు సానుకూలంగా స్పందించి తప్పకుండా పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.



హైదరాబాద్, సెప్టెంబర్ 1 (వన్‌నేషన్): భవానీ యంగ్ స్టార్స్ ఆర్గనైజర్ ప్రొద్దుటూరి వినయ్ కృష్ణ.



రాక్‌స్టార్స్ ఫ్రెండ్స్ అసోసియేషన్, శ్రీ గణేశ్ చతుర్థి మహోత్సవం . స్థలం: నల్లగుట్ట -వన్‌నేషన్

# భరోసా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమం



**హైదరాబాద్, సెప్టెంబర్ 17 (వన్ నేషన్-తెలంగాణ స్టేట్ ఇంచార్జ్):** ఎల్బీనగర్ నియోజకవర్గం, కర్మాన్ ఘాట్ డివిజన్లో టీకేఆర్ కమాన్ ఎదురుగా వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా మట్టి వినాయకుడిని ప్రతిష్టించిన మూడవ రోజు సందర్భంగా బుధవారం నాడు భరోసా హాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భరోసా హాస్పిటల్ చైర్మన్, ఫౌండర్ డాక్టర్ ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ.. డాక్టర్ వృత్తిలో కొన్ని సంవత్సరాల అనుభవం ఉన్నదని, అల్ట్రా మోడర్న్ ఫెసిలిటీ అందుబాటులో ఉన్నాయని, మానసిక వ్యాధులు, పిల్లల సమస్యలు, నిద్రలేమి, మద్యం, డ్రగ్స్ తదితర వ్యాధులకు, సమస్యలకు తగిన చికిత్స ఇవ్వబడునని పేర్కొన్నారు. వినాయకుని ఉత్సవాల్లో భాగంగా భరోసా హాస్పిటల్స్ యాజమాన్యం వారి ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని, వందలాదిమంది ఆ వినాయకుని కృపకు పాత్రులు అయ్యారని తెలిపారు. హాస్పిటల్ తరఫున ప్రతి నెల ఉచిత క్యాంపులు నిర్వహిస్తామని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ యాజమాన్యం, డాక్టర్లు, సిబ్బంది, భక్తులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# గణేష్ మండపాల వద్ద డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం



**ఎల్బీనగర్ ప్రతినిధి, సెప్టెంబర్ 16 (వన్ నేషన్):** గణేష్ మండపాల వద్ద డ్రగ్స్‌పై అవగాహన మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో గణేష్ ఉత్సవాల సందర్భంగా సీపీ సుమతి ఐపీఎస్ వినూత్నంగా చేపట్టిన 'గణేష్ సురక్ష సంకల్ప్--2026' కార్యక్రమంలో భాగంగా వివిధ గణేష్ మండపాల వద్ద డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా నాగోల్ ఇన్‌స్పెక్టర్ మక్బూల్ జానీ ఆధ్వర్యంలో



బ్లైండ్స్ కాలనీ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ (ఎస్‌హెచ్‌జీ) మహిళలతో కలిసి డ్రగ్స్‌కు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, కుటుంబపరమైన దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌బీ నగర్ ట్రాఫిక్ డీసీపీ వి. శ్రీనివాసులు, టీఎస్ న్యాబ్ ఈగల్ టీమ్స్ డీఎస్పీ శ్రీనివాస్, నాగోల్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఉమాతో పాటు ఎస్‌హెచ్‌జీ సభ్యులు ఉమా, పుష్ప, కవిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ముఖ్యంగా యువత మత్తు పదార్థాల బారిన పడకుండా తల్లిదండ్రులు, విద్యార్థులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. డ్రగ్స్ నిర్మూలనకు పోలీసులకు ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు.

# హైదరాబాద్లో ప్రారంభమైన Curapod Experience Centre..

**- మహిళల పీరియడ్ నొప్పికి డ్రగ్-ఫ్రీ వైద్య పరిష్కారం Curapod M ఆవిష్కరణ**

**హైదరాబాద్, సెప్టెంబర్ 16 (వన్‌నేషన్):**



మహిళల్లో పీరియడ్స్ సమయంలో ఎదురయ్యే నొప్పికి ఆధునిక, డ్రగ్-ఫ్రీ పరిష్కారాన్ని అందించే లక్ష్యంతో రూపొందించిన Curapod M వైద్య పరికరాన్ని హైదరాబాద్లో ఐటీసీ కోహినూర్, ఆవిష్కరించారు. అదే సందర్భంగా మహిళలు పరికరం పనితీరును స్వయంగా అర్థం చేసుకునేందుకు రూపొందించిన Curapod Experience Centreను కూడా ప్రారంభించనున్నారు. Curapod M అనేది మహిళలు దుస్తుల కింద పొత్తికడుపు దిగువ భాగంలో ధరించగలిగే వైద్య పరికరం. ఇందులో మందులు లేదా హార్మోన్లు ఉండవు. పరికరం 30 నిమిషాల సెషన్లలో ఆటోమేటిక్ షట్‌ఆఫ్ సదుపాయంతో పనిచేస్తుంది. రెడ్ లైట్, నియర్-ఇన్ఫ్రారెడ్ లైట్ ఆధారిత ఫోటోబయోమోడ్యులేషన్ సాంకేతికతను ఉపయోగించి పీరియడ్ నొప్పికి సంబంధించిన వాపు, రక్తప్రసరణ వంటి అంశాలపై ప్రభావం చూపేలా దీనిని రూపొందించారు.



Curapod Mకు CDSCO అనుమతి, FDA రిజిస్ట్రేషన్ ఉన్నట్లు సంస్థ తెలిపింది. ఈ పరికరాన్ని Curapod వెనుక ఉన్న Litemed బృందం భారత్లో తయారు చేసింది. Litemed గతంలో కండరాలు, కీళ్ల నొప్పుల కోసం Curapod అనే ధరించగలిగే వైద్య పరికరాన్ని అభివృద్ధి చేసింది.

కార్యక్రమంలో మహిళల ఆరోగ్యం, పీరియడ్ నొప్పి, Curapod వీ వెనుక ఉన్న శాస్త్రీయ సాంకేతికత, ఆధునిక పీరియడ్ కేర్ వంటి అంశాలపై ప్రత్యేక చర్చ నిర్వహించనున్నారు. వైద్య విద్యావేత్త డాక్టర్ తనయ నరేంద్ర (డాక్టర్ క్యూటెరస్), V3 వెంచర్స్ సహ వ్యవస్థాపకుడు అర్జున్ వైద్య, ఫౌంటెన్హెడ్ గ్లోబల్ స్కూల్ చైర్పర్సన్ మేఘనా ముసునూరి ఈ చర్చలో పాల్గొననున్నారు. Curapod Experience Centreలో మహిళలు పరికరాన్ని ధరించి దాని సాంకేతికతను తెలుసుకోవడంతో పాటు, గైనకాలజిస్ట్లు వ్యక్తిగతంగా ప్రశ్నలు అడిగే అవకాశం కూడా కల్పించనున్నారు. ఈ కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం కూడా ఆ సాయంత్రం సందర్శకుల కోసం అందుబాటులో ఉంటుంది. For More Details Call: 9240031070

# మేడిపల్లి పోలీస్ స్టేషన్ నూతన డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ గా కే. శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ



మేడిపల్లి /సెప్టెంబర్ 16/వన్ నేషన్ : మేడిపల్లి పోలీస్ స్టేషన్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ (డీఐ) గా కే. శ్రీనివాస్ బుధవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. కంటోన్మెంట్ ఎస్ఓటీ (స్పెషల్ ఆపరేషన్స్ టీమ్) నుంచి బదిలీపై మేడిపల్లికి వచ్చిన ఆయనకు, పోలీసు ఉన్నతాధికారులు ఈ నూతన బాధ్యతలను అప్పగించారు. ఇక్కడ ఇప్పటివరకు డీఐగా పనిచేసిన ఎల్లక్షన్ రెడ్డి కంటోన్మెంట్ ఎస్ఓటీకి బదిలీపై వెళ్లారు.

### నేరాల నియంత్రణే ప్రథమ ప్రాధాన్యత:

బాధ్యతలు స్వీకరించిన అనంతరం కే. శ్రీనివాస్ పోలీస్ స్టేషన్ సిబ్బందితో తొలి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని శాంతిభద్రతలు, నేరాల నియంత్రణ మరియు పెండింగ్ కేసుల పురోగతిపై అధికారులతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మేడిపల్లి పరిధిలో నేరాల కట్టడికి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలకు మెరుగైన శాంతిభద్రతలను అందించడంతో పాటు, పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించేందుకు సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.

# విష్ణుపురి ఎంక్లేవ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

## డిప్యూటీ కమిషనర్ శైలజ

మేడిపల్లి /సెప్టెంబర్ 16/వన్ నేషన్: మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని 9వ డివి జన్ మేడిపల్లి విష్ణుపురి ఎంక్లేవ్‌లో నెలకొన్న స్థానిక సమస్యలను పరిష్కరించే దిశగా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఇందు లో భాగంగా విష్ణుపురి ఎంక్లేవ్‌లోని లోతట్టు ప్రాంతా లను, కాలనీలో నెలకొన్న దుస్థితిని డిప్యూటీ కమిష నర్ శైలజతో పాటు డివిజ న్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి కూడా పరిశీ లించారు. ఈ సందర్భం గా కాలనీ కమిటీ సభ్యులు, స్థానిక నివాసితులు తమ కాలనీ లో ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను డిప్యూ టీ కమిషనర్ దృష్టికి తీసుకు వచ్చారు.

### ప్రధాన సమస్యలు:

డ్రైనేజీ కొరత: కాలనీలో సరైన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో, వర్షాకాలంలో వరద నీరు నిలిచిపోయి తీవ్ర ఇబ్బంది లు తలెత్తుతున్నాయి.

నీటి నిల్వ సమస్య: భారీ వర్షాలు కురిసిన ప్రతిసారీ వరద నీరు రోడ్లపైనే నిలిచి పోవడంతో పాటు, ఇళ్లలోకి కూడా చేరుతుండటంతో ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది.

మౌలిక వసతుల లేమి: తాగునీటి పైప్‌లైన్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీతో పాటు సీసీ రోడ్ల నిర్మాణం తక్షణమే చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.



### అధికారుల సానుకూల స్పందన:

కాలనీవాసులు వివరించిన సమస్యలపై డిప్యూటీ కమిషనర్ శైలజ సానుకూ లంగా స్పందించారు. సంబంధిత శాఖల అధికారు లతో సమన్వయం చేసుకుం టూ, కాలనీలో వరద నీటి నిలిచిపోయే సమస్యకు శాశ్వత పరిష్కారం చూపు తామని హామీ ఇచ్చారు. అలాగే తాగునీటి పైప్‌లైన్లు, డ్రైనేజీ వ్యవస్థ మరియు సీసీ రోడ్ల మంజూరుకు అవసరమైన చర్యలు వెంటనే చేపడతామని భరోసా కల్పించారు.

క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో పరిశీలన జరిపి, వీలైనంత త్వరగా పనులు ప్రారంభిం చేలా చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విష్ణుపురి ఎంక్లేవ్ కాలనీ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గోషామహల్, బేగం బజార్ పోలీస్ స్టేషన్ల పరిధిలో గణేష్ ఉత్సవాలు

## 2026 సందర్భంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహణ



హైదరాబాద్, సెప్టెంబర్ 16 (వన్‌నేషన్): రాబోయే గణేష్ ఉత్సవాలు––2026 మరియు గణేష్ విగ్రహాల నిమజ్జన ఊరేగింపుల దృష్ట్యా, ప్రాంతంలో శాంతిభద్ర తలు, మత సామరస్యం, ప్రజా రక్షణను కాపాడటంతో పాటు ట్రాఫిక్ క్రమబద్ధీకరణ లక్ష్యంగా ఈరోజు గోషామహల్ మరియు బేగం బజార్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని సున్నితమైన, ముఖ్యమైన ప్రాంతాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడమైనది.

ఈ ఫ్లాగ్ మార్చ్ గోల్కొండ జోన్ డీసీపీ శ్రీ జె. రాఘవేందర్ రెడ్డి గారి నాయకత్వంలో జరిగింది. ఇందులో గోల్కొండ జోన్ అడిషనల్ డీసీపీ శ్రీ కృష్ణ గౌడ్, గోషామహల్ డివిజన్ ఏసీపీ శ్రీ కే. చంద్రశేఖర్ రెడ్డి, గోషామహల్ సీఐ శ్రీ బి. శ్రావణ్ కుమార్, బేగం బజార్ సీఐ శ్రీ పి. భరత్ కుమార్ గౌడ్, సంబంధిత పోలీస్ స్టేషన్ల సిబ్బంది మరియు ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ (రాఫ్) బలగాలు పాల్గొన్నాయి.

### ఫ్లాగ్ మార్చ్ సాగిన మార్గం:

నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ నుండి ప్రారంభమైన ఈ మార్చ్ Patel Nagar Darussalam Chaknawadi Lambigally Ghode Ki Khabar Jhinsi Chowrai Jummerath Bazar T-Junction Owntwadi Mosque Begum Bazar Chatri Labour Adda Seven Heaven Hotel మీదుగా సాగి చివరకు గోషామహల్ పోలీస్ స్టేషన్ వద్ద ముగిసింది.

### ముఖ్య ఉద్దేశాలు మరియు సూచనలు:

శాంతి భద్రతల పరిరక్షణ: గణేష్ ఉత్సవాలు మరియు నిమజ్జన ఊరేగింపుల సమయంలో శాంతియుత వాతావరణం, మత సామరస్యం కాపాడటంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రద్దీగా ఉండే ప్రాంతాలు, సున్నితమైన ప్రాంతాలు మరియు ఊరేగింపు మార్గాల్లో ఈ మార్చ్ నిర్వహించారు.

పోలీస్ శాఖ సన్నాహకాలు: పండుగ కాలంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసి, ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో సురక్షితంగా నిర్వహించేందుకు పోలీస్ యంత్రాంగం సంపూర్ణంగా సిద్ధంగా ఉందనే సందేశాన్ని ఈ కార్యక్రమంలో సీనియర్ అధికారులు, సిబ్బంది మరియు RAF బలగాల భాగస్వామ్యం చాటిచెప్పింది.

నిబంధనల పాటింపు: వినాయక మండపాల నిర్వాహకులు, ఊరేగింపు భాగస్వాములు పోలీస్ శాఖ జారీ చేసిన నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. కేటాయించిన మార్గాలు, సమయాలను పాటిస్తూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం, ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా, మత సామరస్యానికి భంగం వాటిల్లకుండా సహకరించాలని కోరారు.

వదంతులు నమ్మవద్దు: సామాజిక మాధ్యమాల్లో (Social Media) వచ్చే ధృవీకరించని సమాచారం, వదంతులు (రైమర్స్), రెచ్చగొట్టే విషయాలను నమ్మవద్దని మరియు షేర్ చేయవద్దని హెచ్చరించారు. కేవలం అధికారిక సమాచారాన్ని మాత్రమే ప్రామాణికంగా తీసుకోవాలని కోరారు. ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాలు లేదా శాంతిభద్రతల సమస్యలు ఉంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని పిలుపునిచ్చారు.

ఈ ఫ్లాగ్ మార్చ్ ఎలాంటి అసౌకర్యం లేకుండా గోషామహల్ పోలీస్ స్టేషన్ వద్ద ప్రశాంతంగా ముగిసింది. ప్రజలందరూ గణేష్ ఉత్సవాలు––2026 ను శాంతియుతంగా, బాధ్యతాయుతంగా జరుపుకోవాలని, పోలీస్ యంత్రాంగానికి పూర్తి సహకారం అందించాలని హైదరాబాద్ సిటీ పోలీస్ కోరుతోంది.



(బి. శ్రావణ్ కుమార్),
ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్,
గోషామహల్
పి.ఎస్, హైదరాబాద్.

# గణపతి మంటపాల నిర్వాహకులు విద్యుత్ భద్రతా ప్రమాణాలు పాటించాలి

**- అధికారులు అప్రమత్తంగా ఉండాలి - ఎస్పీడీసీఎల్ సికింద్రాబాద్ ఎస్ఈ వేణుగోపాల్**



హైదరాబాద్, సెప్టెంబర్ 16 (వన్‌నేషన్):గణపతి మంటపాల వద్ద విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా నిర్వాహకులు విద్యుత్ భద్రతా ప్రమాణాలు పాటించాలని ఎస్పీడీసీఎల్ సికింద్రాబాద్ ఎస్ఈ వేణుగోపాల్ సూచించారు.

ఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు బుధవారం ఆయన ప్యారడైజ్ డీఈ రమణరావు, ఏడీఈ దుర్గా ప్రసాద్, ప్యారడైజ్, క్లాక్ టవర్ ఏఈలు శివరామకృష్ణ, వరలక్ష్మి తదితరులతో కలిసి ఆయా ప్రాంతాల్లోని మంటపాలను, నెక్లెస్ రోడ్లోని బేబీపాండ్ను పరిశీలించారు. అధికారులు మంటప నిర్వాహకులు భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అనేది



అధికారులు పరిశీలించి తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి మంటపం వద్ద భద్రతా నియమావళి బోర్డులను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. సాయంత్రం పీక్ అవర్స్ లో ప్రతి మంటపాన్ని పరిశీలించి టాంగ్ టెస్టర్ ద్వారా రీడింగ్ తీసుకుని ఏ ట్రాన్స్ ఫార్మర్పై ఎంత లోడ్ పడుతుందనేది ఖచ్చితంగా పరిశీలించి లోడ్ ఎక్కువైతే పక్క వాటికి మార్చాలని చెప్పారు. లేకుంటే అధిక లోడ్ వల్ల ట్రాన్స్ ఫార్మర్లు కాలిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అలాగే మంగళవారం రాత్రి ఆర్పీరోడ్లో అగ్ని ప్రమాదం జరిగిన ట్రాన్స్ ఫార్మర్ను పరిశీలించి సకాలంలో స్పందించి పెద్ద ప్రమాదం జరుగకుండా చర్యలు తీసుకున్న ఏఈ వరలక్ష్మిని అభినందించారు. అలాగే ట్రాన్స్ ఫార్మర్ షిఫ్టింగ్ అంశాన్ని పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు కూడా ట్రాన్స్ ఫార్మర్ల చుట్టు చెత్త వేయకూడదని సూచించారు.

### కేబుల్స్ తొలగించుకోవాలి

విద్యుత్ స్తంభాలకు ఏర్పాటు చేసిన ఇంటర్నెట్ కేబుల్స్ను తొలగించాలని కేబుల్ యజమానులకు ఎస్ఈ సూచించారు. భారీ వినాయకులు నిమజ్జనానికి తరలి వచ్చే సమయంలో కేబుల్స్ అడ్డుగా వచ్చి ప్రమాదాలు జరుగుతాయని వాటిని వెంటనే తొలగించాలని లేదా కిందకు వ్రేలాడకుండా చూసుకోవాలన్నారు. లేనిపక్షంలో తమ సిబ్బంది. కట్ చేస్తారని హెచ్చరించారు.

Printed, Published and Owned by K.YOUVARAJ Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: K.YOUVARAJ, RNI No. APTEL/2010/33523, E-mail: onenation014@gmail.com.